# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 321 | వరంగల్ | గురువారం, 01 అక్టోబర్ 2026 | పేజీలు : 02


# ఆర్టీసీ కార్మికుల సంక్షేమ కోసం కృషి

## జంగా రాఘవరెడ్డి

**పాలకుర్తి వాణి, వరంగల్ :**

వరంగల్ జిల్లాలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు, సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించిన ముఖ్యమైన సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు TWC-SWF కూటమి బాణం గుర్తుకు ఓటు వేసి ఘన విజయం చేకూర్చాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రీజియన్ గౌరవ అధ్యక్షులు, వర్కర్స్ తెలంగాణ యూనియన్ అధ్యక్షులు శ్రీ జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రామ్మోహన్, అశ్వత్థామ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పాల్గొన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం,హక్కుల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై కీలకంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో twu జిల్లా సెక్రటరీ జితేందర్ రెడ్డి, swf సెక్రటరీ ఉపేందర్ చారి,పి ఎల్లయ్య పాల్గొన్నారు.









# చిన్నారిని ఆశీర్వదించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్-రోజా దంపతుల ఏకైక కుమార్తె ధరావత్ రుహాన్షి నాయక్ పుట్టినరోజు సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి రుహాన్షికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రుహాన్షీ శ్రద్ధగా చదువుకుని విద్యలో రాణించి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, డిసిసి కార్యదర్శి ఎండి. మదార్, పాల్గొన్నారు.





# రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ పోటీ

## తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జరగబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ ఎలక్షన్లో, ఎమ్మెల్సీ ఎలక్షన్లలో అన్ని స్థానాలలో టిఆర్ఎస్ కార్యకర్తలు పోటీ చేయాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. జిల్లాలలో ఉన్నటువంటి ప్రజలను కార్యకర్తలను కలుపుకొని ముందుకు పోవాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అనంతరం ఆమెతో పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలోని నాయకులు కలిశారు. తెలంగాణ రక్షణ సేన పాలకుర్తి మండల అధ్యక్షులు మూల ప్రభాకర్ గౌడ్ , తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ జనగామ ఇన్చార్జి అనంతుల ఆంజనేయులు గారు పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి పున్నం యాకయ్య, దేవరుప్పుల మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాసర్ల మహేష్ కుర్మ, మండల నాయకులు పంతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన క్రీడాకారులకు సన్మానం

## అభినందించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ గిన్నిస్ బుక్ రికార్డు పోటీల్లో జనగాం జిల్లా పాలకుర్తి ప్రాంత యువకులు బానోతు బాలుకుమార్, బానోతు రమేష్‌లు అరుదైన ఘనత సాధించారు. వివిధ దేశాల నుంచి 2,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో షాటోకాన్ విభాగంలో ప్రతిభ కనబరిచి వీరు గిన్నిస్ రికార్డు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన తండా నుంచి వచ్చి కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించడంతో పాటు, వేలాది మందికి ఉచితంగా శిక్షణనిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న బాలుకుమార్, రమేష్‌లు ప్రాంతం పేరును నూతన శిఖరాలకు చేర్చారని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోగు శ్రీనివాస్,డీసీసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మధార్,పెనుగొండ రమేష్, తిర్మల గిరి మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య,శాతపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి యాకన్న,మాజీ ఉప సర్పంచ్ మరోజోడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

పాలకుర్తి వాణి, దేవరుప్పుల : దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాల్లో టీపీసీస్ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పర్యటించి, పలువురు కుటుంబాలను పరామర్శించి ఆర్ధిక సహాయం చేశారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి అండగా ఉంటామని ఝాన్సీ రాజేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు.







# 2న నల్ల నరసింహులు శత జయంతి ఉత్సవాలు



పాలకుర్తి వాణి, పాలకుర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు శత జయంతి ఉత్సవాలకు తరలి రావాలని పాలకుర్తి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాచర్ల సారయ్య కోరారు.బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల నల్ల నరసింహులు విగ్రహం పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పెనుగొండ రమేష్,పోప జిల్లా కార్యదర్శి చిదురాల ఎల్లయ్య,స్థానిక గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్నతో పాటు పద్మశాలి సంఘం నాయకులతో కలిసి మాచర్ల సారయ్య నల్ల నరసింహులు శత జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడత ప్రజల కోసం తెలంగాణ విముక్తి కోసం నాటి నిజాం, రజాకార్ల దురాగతాలు,భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా నల్ల నరసింహులు ప్రజలను చైతన్యం చేస్తూ పోరాటం సాగించారని అన్నారు. అక్టోబర్ 2న జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట సమీపంలో నల్ల నరసింహులు శత జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోపాలకుర్తి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాటబత్తి రమేష్,మాజీ ఎంపీటీసీలు దేవసాని కృపాకర్, చిదురాల ధనంజయ,కుల వృత్తుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎదునూరి మదర్, వార్డ్ సభ్యులు కామారపు సునీల్, పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, ముదిరాజ్ సంఘం నాయకులు మామిండ్ల సోమయ్య,పాలకుర్తి సొసైటీ డైరెక్టర్ ఎడవెల్లి సో మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నారగోని ఎల్లయ్య గౌడ్, రచయిత మాన్యం భుజంగర్,మండల పద్మశాలి సంఘం నాయకులు శ్రీరాం సుధాకర్,వెంకన్న, వైట్ల రామ్మూర్తి,పోగు చిరంజీవి, రాపోలు రాంబాబు, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలిసిన మైనారిటీ నాయకులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి వాణి, జనగామ : జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి తో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మజీద్ అప్సర్ మర్యాద పూర్వకంగా కలిసి,మైనార్టీ పాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండల మైనారిటీ అధ్యక్షుల నియామకాలపై చర్చించారు. ఈ సమావేశంలో, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్,జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎం డి మదార్, జిల్లా అధికార ప్రతినిధి నరేంద్ర పవర్,జనగామ పట్టణ కార్యదర్శి ఖాదర్ షరీఫ్, మైనారిటీ మండల మాజీ అధ్యక్షులు ఎం డి.సలీం మొహసిన్ యూత్ కాంగ్రెస్ జనగాం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ ఎం డి రహీం తదితరులు పాల్గొన్నారు.



# భాజపా ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనని కి యత్నం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మోదీపై,హిందూ దేవతలపై, సీఎం చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పాలకుర్తి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో.సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించిన బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు దామోదర్ రెడ్డి, దొంగరి మహేందర్,రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, జిల్లా నాయకులు సుంకరనేని కోటేశ్వర్, బిజెపి మాజీ అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచినీళ్ళ ఉపేందర్ రెడ్డి,వాసు యాదవ్ మండల ఉపాధ్యక్షులు పబ్బ సంతోష్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ ,దేవరాజు, బొచ్చు సురేష్ యాదవ్, కదుదుల నిరంజన్, ఇలవెల్లి యాకయ్య,శ్రీనివాస చారి,బెల్లంకొండ ఉపేందర్ పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341